ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాతీయ వార్తలు

తేది: 09.01.2025 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఫార్ములా-ఈ రేస్ అవినీతి ఆరోపణలపై బిఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు తారక రామారావును అవినీతి నిరోధక శాఖ అధికారులు విచారిస్తున్నారు.
2. తిరుపతిలో తొక్కిసలాట సంఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ హోం శాఖ మంత్రి అనిత చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం 25 లక్షల రూపాయల చొప్పున పరిహారం ప్రకటించింది.
3. ఎరువులను అధిక ధరలకు విక్రయించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు.
4. ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఉద్యోగ ఖాళీల భర్తీకి మే నుంచి నోటిఫికేషన్లు జారీ చేస్తామని రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం చెప్పారు.

**ACB-KTR:**

ఫార్ములా-e కార్ కేసులో అవినీతి ఆరోపణల విషయమై ACB కార్యాలయంలో BRS నాయకుడు, మాజీ మంత్రి తారక రామారావు ను అధికారులు విచారిస్తున్నారు. హై కోర్టు అనుమతించటంతో , ACB గ్రంధాలయ గదిలో కూర్చొని ఆయన అడ్వొకేట్

విచారణను పరిశీలిస్తున్నారు. కాగా ACB డైరెక్టర్ తరుణ్ జోషీ పర్యవేక్షణలో ముగ్గురు అధికారులు ఈ విచారణ సాగిస్తున్నట్లు వెల్లడయింది. అంతకుముందు, తారక రామారావు విలేకరులతో మాట్లాడుతూ... హైదరాబాద్ నగర బ్రాండ్ ఇమేజ్ ని పెంచి , రాష్ట్రానికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తీసుకువచ్చేందుకే ప్రతిష్టాత్మక ఫార్ములా-e రేసును ఎంతో కష్టపడి సాధించామని , ఇందులో, అర పైసా కూడా అవినీతి జరగలేదని ఆయన స్పష్టం చేశారు. తాను నికార్సైన తెలంగాణ బిడ్డనని చెప్పుకున్న ఆయన, తాను ఏ పని చేసినా రాష్ట్రం కోసం , హైదరాబాద్ ప్రతిష్ట పెంచడానికేనని చెప్పారు. ఎలక్ట్రానిక్ వాహన పెట్టుబడుల రంగంలో హైదరాబాదును కేంద్రంగా మార్చే ఉద్దేశ్యంతోనే ఫార్ములా- e ని తెచ్చినట్లు పేర్కొన్నారు. ఫార్ములా ఈ రేస్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న హెచ్ఎండిఎ మాజీ కమిషనర్, సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్ ను ఈరోజు ఈడి విచారిస్తోంది. ఈ కేసులో ఏ3 గా ఉన్న హెచ్ఎండిఎ మాజీ ఛీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డి ని నిన్న ఈడి విచారించింది. కాగా, అర్వింద్ కుమార్ ను అవినీతి నిరోధక శాఖ అధికారులు నిన్న విచారించిన సంగతి తెలిసిందే.

MSL/DESK

**తిరుపతి తొక్కిసలాట**

తిరుపతిలో గత రాత్రి జరిగిన తొక్కిసలాట ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరుగుతుందని హోం మంత్రి అనిత చెప్పారు. విచారణలో సిబ్బంది నిర్లక్ష్యం ఉందని తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. మృతుల కుటుంబాలకు ఆ రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షల రూపాయల వంతున పరిహారం ప్రకటించింది.

క్షతగాత్రులకు చికిత్సకు అయ్యే మొత్తం ఖర్చును ప్రభుత్వమే భరిస్తుంది. మంత్రులు అనిత , ఆనం రామనారాయణరెడ్డి సత్యప్రసాద్ , నిమ్మల రామానాయుడు బాధిత కుటుంబాలను పరామర్శించారు. రుయా , స్విమ్స్ లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ,బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు అమరావతి నుంచి తిరుపతి బయలుదేరారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా తిరుపతి చేరుకుంటారు. తిరుమలలో వైకుంఠ ఏకాదశి దర్శనానికి సంబంధించిన టోకెన్ల జారీ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మరణించగా , సుమారు 40 మంది గాయపడ్డారు.

డెస్క్

**ఎరువులు-తుమ్మల**

ఎరువులను అధిక ధరలకు విక్రయించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు. యాసంగి సీజన్ లో ఎరువులు 20 లక్షల టన్నుల వరకు అవసరమవుతాయని , రైతుల అవసరాల మేరకు అవి సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చారు. హైదరాబాద్ లో ఎరువుల నిల్వలపై మంత్రి నిన్న సమీక్షించారు.

డెస్క్

**పర్యాటకం**

రాష్ట్రంలో  పర్యాటక రంగం అభివృద్ధికి  ప్రభుత్వం విధానాన్ని రూపొందించిందని మంత్రి జూపల్లి కృష్ణారావు  తెలిపారు. ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో  పర్యటక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని  చెప్పారు.  పర్యాటక ప్రాంతాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియ చెప్పేందుకు  వెబ్ సైట్ రూపొందిస్తున్నట్లు తెలి యజేశారు. సంస్కృతి పునరుద్ధరణ  అనే  అంశంపై రవీంద్రభారతిలో రేపు సదస్సు నిర్వహిస్తున్నట్టు  చెప్పారు.

డెస్క్

**<u>భట్టి విక్రమార్క</u>**

ఉప ముఖ్యమంత్రి  భట్టి విక్రమార్క వనపర్తి జిల్లా  , రేవల్లి ,  గోపాల్పేట మండలాలలోని తలపనూరు , ఏదుట్ల గ్రామాలలో  ఈ ఉదయం  పర్యటించారు. అనంతరం జిల్లాలో నాలుగు కోట్ల రెండు లక్షల వ్యయంతో నిర్మించిన  33/11 కేవి విధ్యుత్ సబ్ - స్టేషనలను జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి లతో కలిసి ప్రారంభించారు.

పిటిసి, వనపర్తి

**ఉత్తమ్ కుమార్**

నీటి పారుదల శాఖలో పదోన్నతులు , బదిలీ ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేస్తామని ఆ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. గత ఏడాది కాలంలో ఈ శాఖలో 700 మంది ఏఈఈలను  , 18 వందల మంది లష్కర్లను నియమించామని తెలిపారు. మరో 13 వందల  ఉద్యోగ ఖాళీల భర్తీకి చర్యలు

తీసుకుంటున్నట్లు చెప్పా రు.  ఏఈఈల సంఘం రాష్ట్ర    శాఖ   తయారు చేసిన డైరీని ఆయన నిన్న హైదరాబాద్ లో ఆవిష్కరించారు.

డెస్క్

**<u>రోడ్డు భద్రత</u>**

రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ లో      పాఠశాల విద్యార్థులకు  రహదా  రి భద్రత  ,   ట్రాఫిక్ నిబంధనలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ను అనుసరించడం,  సీట్ బెల్ట్ ,  హెల్మెట్ ధారణ , దూర ప్రయాణాల సమయంలో విశ్రాంతి తీసుకోవడం తదితర అంశాలపై   జిల్లా రవాణా శాఖ అధికారి జైపాల్ రెడ్డి అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు.

పీటీసీ....  మహబూబ్ నగర్

**ముక్కోటి-భద్రాచలం**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు పూర్తయ్యాయి. స్వామి వారికి   ఈ సాయంత్రం   తెప్పోత్సవం జరుగుతుంది. రేపు వేకువజామున ఉత్తర ద్వార దర్శనం ప్రారంభమవుతుంది. మూడు రోజుల పాటు జరిగే  ఈ ఉత్సవాలలోభాగంగా తొలిసారిగా     'ఏరు' పేరుతో  'నదీ ఉత్సవం '-రివర్ ఫెస్టివల్- నిర్వహించనున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చరిత్రను వివరిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించారు. గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా గిరిజన మ్యూజియం    సిద్ధం చేశారు. ఆదివాసీల ఆచార వ్యవహారాలు    ,

పాతకాలం నాటి కళాకృతులతో పాటు జిల్లాలోని ఇతర దర్శనీయ స్థలాలు చూసేలా ప్రత్యేక ప్యాకేజీ తెచ్చారు. సందర్శకులు గిరిజనుల వంటకాలను రుచి చూసేలా ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశారు.

పీటీసీ...భద్రాద్రి కొత్తగూడెం

**యాదాద్రి**

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో రేపటి నుంచి 15వ తేదీ వరకు ఆర్జిత సేవలను నిలిపివేస్తున్నారు. రేపు వైకుంఠ ఏకాదశితో పాటు అధ్యాయనోత్సవాలు ప్రారంభం కానుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి భాస్కరరావు తెలిపారు.

డెస్క్

**జీహెచ్ ఎంసీ**

హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలో దుకాణ , వ్యాపార సముదాయాలదారులు విధిగా ట్రేడ్ లైసెన్స్ లు తీసుకోవాలని జీహెచ్ఎంసీ తెలిపింది. ఈనెల 31వ తేదీలోగా మీసేవ , ఆన్ లైన్ పద్ధతుల్లో వాటిని పొందాలని సూచించింది. బకాయి పడిన రుసుంను కూడా నెలాఖరులోగా చెల్లించాలని, లేని పక్షోం చట్ట పరంగా చర్యలు ఉంటాయని పేర్కొంది.

డెస్క్

**టిజిపిఎస్సీ**

ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఖాళీల వివరాలను మార్చిలోగా సేకరించి , మే నుంచి ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేస్తామని రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్

చైర్మన్  బుర్రా వెంకటేశం చెప్పారు. నోటిఫికేషన్ విడుదల విషయంలోయూనియన్ పబ్లిక్ కమిషన్    విధానాన్ని    పాటిస్తామని నిన్న విలేకరుల సమావేశంలో చెప్పారు.     పోటీ పరీక్షల నిర్వహణకు సంబంధించి విధి విధాలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. కొన్ని విద్యాసంస్థల సిబ్బందిని జంబ్లింగ్   పద్ధతిలో ఇన్విజిలేటర్లుగా నియమిస్తామని , క్వశ్చన్  బ్యాంక్ ను ఎప్పటికప్పుడు     అప్ డేట్ చేస్తామని వివరించారు. ఈనెల 11, 12 తేదీల్లో  బెంగళూరులో జరిగే  అన్ని రాష్ట్రాల సర్వీస్ కమిషన్  చైర్మన్ల సమావేశంలో పరీక్షకు సంబంధించిన అంశాలపై చర్చ జరుగుతుందని వెంకటేశం చెప్పారు.

డెస్క్